ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె
- బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేసిన సిబ్బంది

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట బతుకమ్మ ఆడుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

కామారెడ్డి, డిసెంబర్ 13 : ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సమగ్రశిక్ష ఉద్యోగులు కోరారు. కామారెడ్డి జిల్లాలో సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులు మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం బతుకమ్మ ఆటతో నిరసన తెలియజేసి, నిర్వహించిన సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. తమని రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులే రోడ్డెక్కారని అన్నారు. పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ ఇతర రాష్ట్రాల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేశారని గుర్తు చేశారు.

ఇప్పటికే కేజీబీవీలో విద్యా బోధన బంద్ అయ్యిందని, ఎమ్మార్సీలకు తాళాలు పడ్డాయని తెలిపారు. అన్ని సర్వేలు బహిష్కరించకుంటే విద్యార్థులతో సహా రోడ్లపై బైఠాయించి సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సీఐటీయూ బాధ్యులు వెంకటేశం గౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహులు, సురేశ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్, మహిళా అధ్యక్షురాలు వాసంతి, హరిప్రియ, మైసకల కాళీదాస్, శైలజ, వనజ, గంగ ప్రసాద్, దినేశ్, లక్ష్మణ్, శంకర్, కృష్ణ, నవీన్, లింగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా సర్వే పూర్తిచేయాలి

నిజాంసాగర్ మండలంలో ప్రజలతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ విక్టర్

లింగంపేట/ నాగిరెడ్డిపేట/నిజాంసాగర్/రాజంపేట్/బీబీపేట్, డిసెంబర్ 13: నిజాంసాగర్ మండలంలోని గోర్గల్, మాగి గ్రామాల్లో చేపడుతున్న సర్వేను అడిషనల్ కలెక్టర్ విక్టర్ శుక్రవారం పర్యవేక్షించారు. తప్పులు లేకుండా సర్వే పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఆయన వెంట మండల ప్రత్యేకాధికారి శ్రీపతి, ఎంపీడీవో గంగాధర్, తహసీల్దార్ భిక్షపతి, ఎంపీవో అనిత ఉన్నారు. లింగంపేట మండలంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీవో నరేశ్ పరిశీలించారు. మండలంలోని కోర్పోల్, బాయంపల్లి, ముంబాజీపేట, రాంపూర్, జల్దిపల్లి, ఐలాపూర్, పోతాయిపల్లి, కన్నాపూర్, పోల్కంపేట, కోమట్‌పల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం సర్వే నిర్వహించారు. ఆయన వెంట ఎంపీవో మల్లూరీతోపాటు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని ఎర్రకుంట తండా, పల్లె బోగుడ తండా, జప్తిజాన్కంపల్లి, బంజార, ధర్మారెడ్డి గ్రామాల్లో చేపడుతున్న సర్వేను ఎంపీడీవో ప్రభాకర్ పరిశీలించారు. సర్వే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బీబీపేట్, దోమకొండ మండలాల్లో సర్వే వివరాలను నమోదు చేశారు. రాజంపేటలో చేపట్టిన సర్వేను కామారెడ్డి ఆర్డీవో రంగనాథ్‌రావు పరిశీలించారు. సర్వేకు వచ్చిన అధికారులకు లబ్ధిదారులు సరైన సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రఘురాం తదితరులు ఉన్నారు.

గ్రూప్-4 ఉద్యోగం సాధించిన కానిస్టేబుల్

భిక్కనూరు, డిసెంబర్ 13 : భిక్కనూరు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాకేశ్ గ్రూప్-4 ఉద్యోగం సాధించడం అభినందనీయమని సీఐ సంపత్ కుమార్, ఎస్సై సాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా రాకేశ్‌ను పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం శాలువాతో సత్కరించి అభినందించారు. గ్రూప్-4 ఫలితాల్లో జిల్లాలో 3వ ర్యాంకు సాధించి రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించినందున అతడిని పోలీస్ శాఖ నుంచి రిలీవ్ చేస్తున్నామని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భారీ తగ్గింపు ధరలతో శబరిమలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

ఖలీల్‌వాడి/బాన్సువాడ టౌన్, డిసెంబర్ 13 : టీజీఎస్ ఆర్టీసీ నిజామాబాద్ రీజియన్‌లోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, బాన్సువాడ, కామారెడ్డి డిపోల నుంచి శబరిమలకు వెళ్లే అయ్యప్ప స్వాములకు భారీ తగ్గింపుతో ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ అవకాశాన్ని అయప్పస్వాములు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎం జ్యోత్స్న సూచించారు. ప్రత్యేక ప్యాకేజీలతో నడిచే బస్సుల్లో ఆడియో, వీడియో అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఇద్దరు వంట మనుషులు ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతించినట్లు పేర్కొన్నారు. బుకింగ్ కోసం ఆర్మూర్ -7382843133, బోధన్ -9849500725, నిజామాబాద్ -9959226022, బాన్సువాడ -9491105706, కామారెడ్డి -7382843747 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మాచారెడ్డి, డిసెంబర్ 13 : నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని బైక్ ఢీకొట్టడంతో మృతి చెందిన ఘటన మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై అనిల్ తెలిపిన వివరాల ప్రకారం.. కామటి మల్లయ్య (59) గ్రామంలో ఎల్లమ్మ గుడి నుంచి నడుచుకుంటూ వెళ్తున్నాడు. ద్విచక్ర వాహనదారుడు మల్లయ్యను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందినట్లు ఎస్సై వివరించారు. కోడలు ఉమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

మాచారెడ్డి, డిసెంబర్ 13 : మండల కేంద్రంలో ఉన్న సెయింట్ జాన్స్ పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్‌గౌడ్ బహుమతులను ప్రదానం చేశారు.

విద్యార్థులతో అధ్యాపకులు

మొబైల్ ఫోన్ల అప్పగింత

భిక్కనూరు, డిసెంబర్ 13 : ఇటీవల పోగొట్టుకున్న నాలుగు సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించామని ఎస్సై తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో ఫోన్లను రికవరీ చేసి బాధితులకు పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు

మరుగుదొడ్ల చుట్టుపక్కల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించిన గ్రామ పంచాయతీ సిబ్బంది

బీబీపేట్(దోమకొండ), డిసెంబర్ 13 : దోమకొండలోని వారసంతలో ఉన్న మరుగుదొడ్ల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను పంచాయతీ సిబ్బందితో తొలగింపజేయించారు. నమస్తే తెలంగాణ దినపత్రిలో 'సంతలో సౌకర్యాలు కరువు' అనే శీర్షికన గురువారం కథనం ప్రచురితమైంది. దీంతో దోమకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి స్పందించి మరుగుదొడ్ల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను పంచాయతీ సిబ్బందితో తొలగింపజేయించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.. గతంలో నిర్మించిన మరుగుదొడ్ల చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించామన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే వార సంతకు వచ్చే ప్రజలు, వ్యాపారస్తులకు ఇబ్బందులు కలుగకుండా సమీపంలో నిర్మించిన మరుగుదొడ్ల తాళాలు తీయించి వినియోగంలోకి తీసుకువస్తామన్నారు.

నేడు జాతీయ మెగా లోక్ అదాలత్

కామారెడ్డి, డిసెంబర్ 13 : జాతీయ మెగా లోక్ అదాలత్‌ను శనివారం నిర్వహించనున్నారని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ నాగరాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. జిల్లా న్యాయస్థానంలో మొత్తం ఏడు బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.వీ.ఆర్.ఆర్ వరప్రసాద్, అడిషనల్ జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ జిల్లా కోర్టు కేసులను పరిష్కరించనున్నారని తెలిపారు. జిల్లాలోని బాన్సువాడ, ఎల్లారెడ్డి కోర్టుల్లో కూడా జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించనున్నారని తెలిపారు.

టీఎన్జీవోస్ కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు

కామారెడ్డి, డిసెంబర్ 13 : కామారెడ్డి జిల్లా టీఎన్జీవోస్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని టీఎన్జీవో కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కస్తూరి వెంకటేశ్వర్లు వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడిగా నరాల వెంకటరెడ్డి, కార్యదర్శిగా నాగరాజు, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా చక్రధర్, కోశాధికారిగా దేవరాజు, ఉపాధ్యక్షులుగా సాయిలు, శ్రవణ్ కుమార్, లక్ష్మణ్, రాజ్యలక్ష్మి, జాయింట్ సెక్రెటరీగా గణేశ్, రమణకుమార్, అబ్దుల్ ఖదీర్, రాజమణి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సంతోష్ కుమార్, పబ్లిసిటీ సెక్రెటరీ రాజుకుమార్, ఈసీ మెంబర్లుగా శ్రీకాంత్, సాయినాథ్, రంజిత్ కుమార్, దత్తాత్రిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ కేంద్రం సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్, టీఎన్జీవోస్ నిజామాబాద్ అధ్యక్షుడు సుమాన్ కుమార్, కార్యదర్శి శేఖర్, ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

కామారెడ్డి, డిసెంబర్ 13 : జిల్లా కేంద్రంలోని 27వ వార్డు ముదాం కాలనీలో ఉన్న బాలికల ఉన్నత పాఠశాలను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

బాన్సువాడ, డిసెంబర్ 13 : పట్టణంలో కుర్మ సంఘం ప్రతినిధులు చలో కోకా పేటా పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కుర్మ సంఘం ప్రతినిధి కౌన్సిలర్ నర్సుగొండ, కామారెడ్డి కుర్మ సం ఘం ప్రధాన కార్యదర్శి పర్వగొండ, జిల్లా యూత్ అధ్యక్షుడు రమేశ్ గొండ, బాన్సువాడ నియోజకవర్గ అధ్యక్షుడు గంగారాం, ఉప్పరి బీరుగొండ తదితరులు పాల్గొన్నారు.

ఎల్వోసీ అందజేత

రామారెడ్డి, డిసెంబర్ 13: సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన తిరుపతి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతున్నది. ఆమెకు ఆపరేషన్ నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు రూ.రెండు లక్షల ఎల్వోసీని మంజూరుచేశారు. ఇందుకు సంబంధించిన పత్రాలను స్థానిక సొసైటీ చైర్మన్ మర్రి సదాశివారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నాగిరెడ్డిపేట, డిసెంబర్ 13: నాగిరెడ్డిపేట గ్రామంలో ఆరుగురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏఎంసీ డైరెక్టర్ నగేశ్, నాయకులు ఇమామ్, శ్రీనివాస్‌గౌడ్, మన్నె వెంకటి తదితరులు పాల్గొన్నారు.

డీసీఎంసీఏ ఫలితాల్లో నితేశ్‌రెడ్డికి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు

నితేశ్‌రెడ్డిని సన్మానిస్తున్న సొసైటీ చైర్మన్

లింగంపేట(తాడ్వాయి), డిసెంబర్ 13: డిప్లమా ఇన్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్ కంప్యూటర్ అప్లికేషన్స్(డీసీఎంసీఏ) ఫలితాల్లో నితేశ్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించాడు. అతడు ప్రస్తుతం తాడ్వాయి సహకార సంఘంలో విధులు నిర్వహిస్తున్నాడు. ర్యాంకు సాధించిన నితేశ్‌రెడ్డిని తాడ్వాయి సహకార సంఘం చైర్మన్ కపిల్‌రెడ్డి శుక్రవారం శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పత్తిని వెంటనే కొనుగోలు చేయాలి

- కలెక్టర్ ఆశీష్‌సంగ్వాన్
- మద్నూర్‌లో సీసీఐ పత్తి కొనుగోళ్ల పరిశీలన
- బిచ్కుందలో ఐటీఐ కాలేజీ తనిఖీ

మద్నూర్‌లో రైతుతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, బిచ్కుందలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

మద్నూర్, డిసెంబర్ 13: రైతులు పండించిన పత్తిని జిన్నింగ్ మిల్లుల్లో వెంటనే కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. మద్నూర్‌లోని సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. రైతులు తీసుకువచ్చిన పత్తిలో తేమశాతం పరిశీలించి, వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అక్కడ ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు తాగునీటి వసతి కల్పించాలన్నారు. అనంతరం జిన్నింగ్ ప్రాసెసింగ్, బేల్ ప్రాజెసింగ్ యూనిట్లను పరిశీలించారు. ఆయనవెంట ఏఎంసీ చైర్‌పర్సన్ సౌజన్య, జిల్లా మార్కెటింగ్ అధికారిణి రమ్య, కార్యదర్శి రాంనాథ్‌రావు, తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీవో రాణి, మండల ప్రత్యేకాధికారి నాగరాజు, సీసీఐ అధికారి ఓబుల్ రెడ్డి, ఎంపీవో వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వే పక్కాగా నిర్వహించాలి..

బిచ్కుంద, డిసెంబర్ 13: ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సిబ్బందికి సూచించారు. మండలంలోని ఫత్లాపూర్‌లో చేపడుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఇంటి నిర్మాణానికి అనువైనా స్థలం ఉన్నదా అని తెలుసుకొని యాప్‌లో వివరాలు పొందుపర్చాలని సూచించారు. సర్వేకు ముందు రోజు గ్రామంలో దండోరా వేయించాలన్నారు. అంతకుముందు బిచ్కుందలోని ఐటీఐ కాలేజీని కలెక్టర్ తనిఖీచేశారు. భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఇంజినీర్లకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. శ్రద్ధగా చదువుకొని, ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయనవెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, తహసీల్దార్ నరేశ్, ఎంపీడీవో గోపాలకృష్ణ, ఎంపీవో క్రిష్ణ, మండల ప్రత్యేకాధికారి నగేశ్, ఐటీఐ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

రామారెడ్డి, డిసెంబర్ 13: తెలంగాణ యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన ఇంటర్ కాలేజీ టోర్నీలో మల్లన్నగుట్ట వద్ద ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు. సీహెచ్ వైష్ణవి డిస్కస్ త్రోలో గోల్డ్ మెడల్, పి.శ్రీవిద్య జావెలిన్ త్రోలో సిల్వర్ మెడల్ సాధించారు. అమృత వాలీబాల్‌లో ప్రతిభ చూపి సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైంది. దీంతో ప్రిన్సిపాల్ డాక్టర్ శోభారాణి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ ఆర్.ఉదయిని, డాక్టర్ శ్రావణి, ఫిజికల్ డైరెక్టర్ రమాదేవి, అధ్యాపకురాలు వనమాల తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ నీటి విడుదల

నిజాంసాగర్ నీటిని విడుదల చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నిజాంసాగర్, డిసెంబర్ 13: ఆయకట్టు కింద రైతులు సాగుచేస్తున్న యాసంగి పంటల కోసం రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి శుక్రవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటల బీమాను పునరుద్ధరిస్తామని, సంక్రాంతి అనంతరం రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని చెప్పారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు విజ్ఞప్తి మేరకు నాగమడుగు ప్రాజెక్టును పూర్తిచేస్తామని, లెండి ప్రాజెక్టు పనులపై మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజు, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో గాయాలు

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 13: పిచ్చికుక్కల దాడిలో శుక్రవారం పట్టణంలోని పలువురికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. పట్టణంలోని ఏడో వార్డుకు చెందిన చిన్నారి కృత్విక, లక్ష్మయ్యతోపాటు 8వ వార్డుకు చెందిన ఇద్దరిపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. పట్టణంలో కుక్కల బెడదను నివారించాలని వారు కోరుతున్నారు.

బైక్ చోరీ.. నిందితుల రిమాండ్

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 13: బైక్ చోరీ చేసిన నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేశ్ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం.. ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన బత్తుల హరికృష్ణ తన సీబీ యూనికాన్ బైక్‌ను ఇంటి ఎదుట పార్క్ చేశాడు. తెల్లారి చూసేసరికి బైక్ లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదుచేశాడు. పోలీసులు విచారణ చేపట్టి జలాల్‌పూర్ గ్రామానికి చెందిన దొడ్ల గోపాల్, ఎర్ర అశోక్ చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకొని, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మహేశ్ తెలిపారు.

డీజే ధ్వంసంచేసిన నలుగురిపై..

డీజే ధ్వంసం చేసి టాపర్‌ను దొంగిలించిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేశ్ తెలిపారు. పట్టణానికి చెందిన పవార్ సాయితరుణ్‌కు చెందిన డీజే అంప్లిఫైర్, కేబుల్స్‌ను డిసెంబర్ 10వ తేదీన మెల్లకుంట తండాకు చెందిన రాందాస్, విఠల్, అనిల్, నరేందర్ ధ్వంసం చేసి టాపర్‌ను చోరీ చేశారు. చోరీ చేసిన సొత్తు విలువ రూ.3.50లక్షలు ఉంటుందని సాయితరుణ్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నాగిరెడ్డిపేట, డిసెంబర్ 13: మండలంలోని బొల్లారం, జప్తిజాన్కంపల్లి, ఆత్మకూర్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం రెండు గంటలపాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

పాఠశాలకు విరాళం అందజేత

నాగిరెడ్డిపేట, డిసెంబర్ 13: మండల కేంద్రంలోని గోపాల్‌పేట ఉన్నత పాఠశాలకు ఎన్నారై సందీప్‌కుమార్ రూ.లక్ష విరాళంగా పంపించినట్లు హెచ్ఎం వెంకట్రాంరెడ్డి తెలిపారు. పాఠశాలలో పనిచేసే శ్రీనివాస్ మేనల్లుడు సందీప్ కుమార్ అని, పాఠశాల అభివృద్ధికి తనవంతుగా సహాయం చేశాడని చెప్పారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సందీప్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మాల్తుమ్మెద హెచ్ఎం వెంకట్‌రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

PLOT FOR SALE

★డిచ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yads. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984827.
NT-327118

పాస్‌పోర్ట్ పోయినది

★నేను కొండపల్లి గోసం జలందర్ తండ్రి కొండపల్లి గోసం జలాల్, ఇ.నెం.3-45 గ్రా॥ & మం॥ నందిపేట్, జి॥ నిజామాబాద్ తెలంగాణ రాష్ట్రం మా యొక్క పాత ఇంటి నుండి కొత్త ఇంటికి మారే సమయంలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. T8991623 ఎక్కడో పడిపోయినది. కావున దొరికిన వారు నెంబర్స్‌కి సంప్రదించండి సెల్: 99081 75397
NTZ-338353

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

బురదలోనే సైడ్‌వాల్ నిర్మాణం

అధికారుల పర్యవేక్షణ లోపంపై రైతుల ఆగ్రహం

బురదలో ఏర్పాటుచేసిన డబ్బాలు

లింగంపేట, డిసెంబర్13: రాజుల సొమ్ము రాళ్లపాలు అన్న చందంగా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. అధికారులు పట్టించుకోని కారణంగా కాంట్రాక్టర్ అభివృద్ధి పనులు ఇష్టానుసారంగా చేపడుతున్నాడు. లింగంపేట లోని చీరపేండ్ల కుంట, సూర్న కుంటకు సాగు నీటిని సరఫరా చేసే కాలువ పూడిక నిండడంతో పాటు ఆక్రమణలకు గురైంది. కాలువ పూడికతో నిండడంతో సాగు నీరు అందక రైతులు ఇబ్బంది పడ్డారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సూచనల మేరకు నీటిపారుదల శాఖ అధికారులు ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి పంపించారు. ప్రభుత్వం రూ.49లక్షలను మంజూరు చేసింది. పనుల నిర్వహణ బాధ్యతను అధికారులు ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించారు. కల్వర్టుల నిర్మాణం పూర్తయ్యింది. సైడ్‌వాల్ నిర్మాణంలో కాంట్రాక్టర్ నిబంధనలను పాటించడం లేదు. దీంతో స్థానికులు నిరసన వ్యక్తంచేస్తున్నారు. అడుగు భాగంలో బెడ్ వేసిన అనంతరం సైడ్ వాల్ నిర్మించాల్సి ఉండగా.. బెడ్ వేయకుండానే సైడ్‌వాల్ నిర్మించేందుకు డబ్బాలు ఏర్పాటుచేశారు. అవి బురదలో ఉండడంతో పనుల నిర్వహణపై మాజీ ఎంపీపీ ముదాం సాయిలు.. స్థానిక ఏఈ మధుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. తాను మండలానికి ఇన్‌చార్జిగా వచ్చానని, తనకు తెలియదని ఏఈ సమాధానం ఇచ్చాడు. దీంతో అతడు ఇరిగేషన్ ఎస్ఈకి ఫిర్యాదుచేశాడు. అధికారులు పనులను నాణ్యతతో చేయించకుంటే రైతులతో కలిసి ఆందోళన చేపడుతామని మాజీ ఎంపీపీ హెచ్చరించారు.

పనుల్లో నాణ్యతా లోపం లేకుండా చూస్తాం..

ఈ విషయమై ఇన్‌చార్జి ఏఈ మధును వివరణ కోరగా.. బురద తొలగించి, బెడ్ వేసిన అనంతరం సైడ్ వాల్ నిర్మాణం చేపట్టేలా చూస్తామన్నారు. పనుల్లో నాణ్యతాలోపం లేక